ANDHRA BHOOMI Regd. No. H/SD-6,
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం •

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

1974 జనవరి 1 నుంచి

క్యాజువల్ 249 సెం. మీ. వరకు సెం. మీ. 1కి		4.40
కంట్రాక్టు 250 సెం. మీ.	12 నెలంత	3.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అర్ధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాజువల్		38.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలంత		27.50

(సర్ ఛార్జి 20% అదనం)

వివరాలకు: అడ్వర్ టైజ్ మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

113503

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంట్ల ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7.50	8.10	8.70
మూడు నెలలకు	22.50	24.30	26.10
ఆరు సంవత్సరానికి	46.00	48.60	52.20
సంవత్సరానికి	90.00	97.20	104.40

వివరాలకు... సర్క్యులేషన్ మేనేజర్ 'ఆంధ్రభూమి' 36, సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్-3 (ఆం.ప్ర.)

సంపుటి : 15 సంచిక 305 • సికిందరాబాద్ 6—8—1975 బుధవారం • 6 పేజీలు : 25 పైసలు

కౌల్దారీ, సీలింగు చట్టాల సత్వర అమలుకై రాష్ట్రాలకు ఆదేశం

గ్రామాలలో ఇళ్ళ స్థలాల కేటాయింపునకు సర్వే నెలాఖరులోగా పూర్తిచేయాలని కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి టి ఐ) ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల పథకంలో వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై నిర్ణయాలను త్వరితగతిని అమలుపరచడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.

భూకమతాలపై గరిష్ఠ పరిమితి విధింపునకు సంబంధించిన చట్టాలను అమలుపరచడానికి సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలన్నిటిని ఇంకా కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలను కేంద్రం కోరింది.

సాగుదారుల హక్కులు పరిరక్షించే కౌల్దారీ చట్టాల్ని త్వరితగతిని అమలుపరచడానికి భూకమతాల రికార్డుల్ని కూడా తయారు చేయాలని కేంద్రం కోరినట్లు ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

భూమిలేనివారికి బలహీన వర్గాలవారికి ఇళ్ళ స్థలాలు కేటాయించడానికి రెండు మూడు వారాలలో సర్వే పూర్తి చేయాలని కూడా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఈ సర్వే ఆధారంగా గ్రామాలలో అవసరమున్న ప్రతి వ్యక్తికి ఇంటి స్థలాన్ని చూపడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఈలోపల అంచనా సిద్ధం చేసుకోవాలని కేంద్రం సూచించింది.

ఈ విషయంలో రాష్ట్రాలకు కేంద్రం మార్గదర్శక సూత్రాలు విడివరకే పంపింది. ఇళ్ళ స్థలాలు ఉమ్మడి ఆస్తిగా ఉండేటట్లు గ్రామపంచాయతీలు విధిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అందులో వివరించారు.

భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టాల అమలు వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు లభించే అదనపు భూములను భూమిలేనివారికి పంపిణీ చేయాలని కూడా కేంద్రం రాష్ట్రాలను కోరింది.

అదనపు భూములు అందుబాటులో లేనందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు భూములను స్వాధీనపరచుకోవాలని వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల సమస్యను పరిశీలించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరింది. ఈ విషయంలో 1971లో కేరళ ప్రభుత్వం అమోదించిన చట్టం అత్యంత ప్రయోజనకరంగా ఉండగలదని భావిస్తున్నారు. కేరళ చట్టాన్ని ఆదర్శంగా పెట్టుకొని అదేవిధమైన చట్టాలను అమోదించవలసిందిగా కేంద్రం రాష్ట్రాలను కోరింది.

నిర్బంధ చాకిరిని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయి. ... గ్రామీణ రుణభారం సమస్యతో ... ప్రకటించిన ద్వారా పరిష్కరించాలని కేంద్రం పంక్తింది. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకు శాఖల విషయంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలనా సంఘం నివేదికను ఇదివరకే సమర్పించింది. వెలాఖరులోగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకటనుంది.

అన్ని దేశాల సంక్షేమమే అమెరికా లక్ష్యం

యూరోపు పర్యటనలో తెలిపినట్లు ఫోర్డు ప్రకటన

వాషింగ్టన్ ఆగస్టు 5 (ఎ.పి.) పదిరోజుల యూరోపు పర్యటనను ముగించుకొని నిన్న స్వదేశానికి తిరిగి వచ్చిన అమెరికా అధ్యక్షులు జెరాల్డ్ ఫోర్డ్ ఇక్కడ మాటాడుతూ అమెరికా ఏమికోరుతున్నదో తాము యూరోపు ప్రజలకు తెలియ చేశామన్నారు.

ప్రపంచంలోని ఏ భాగంలో నివసించే వారైనా స్త్రీ పురుషులందరూ జీవన స్వేచ్ఛను అనుభవించాలని సుఖసంతోషాలతో తులతూగాలని అమెరికా కాంక్షిస్తున్నదని ఆండ్రూస్ విమానదళ స్థావరంలో దిగిన వెంటనే తెలిపారు.

తాము యూరోపులో పశ్చిమ జర్మనీ, పోలెండ్, ఫిన్లాండు, రుమేనియా, యుగోస్లావియాలను సందర్శించామని అదేశాల ప్రజలు చూపిన ఆదరాభిమానాలు తమకు స్ఫూర్తినిచ్చాయని చెప్పారు. అన్ని దేశాల అభివృద్ధి సంక్షేమానికై అమెరికా చేస్తున్న కృషిపట్ల వారి సుహృద్భావానికి నిదర్శనమని ఫోర్ట్ అన్నారు.

రక్షణ శాఖ ఆధ్వర్యాన నగరంలో మిశ్రమలోహ పరిశ్రమ

హైదరాబాద్ ఆగస్టు 5 (యు ఎన్ ఐ) రక్షణావసరాలకు పనికివచ్చే ప్రతిష్ఠామైన స్వచ్ఛమైన లోహాలను తయారుచేసే పరిశ్రమను "మిశ్రధాతు నిగమ్" నగరంలో రక్షణశాఖ ఆధ్వర్యాన నెలకొల్పనున్నట్లు అధికార వర్గాలవారి ద్వారా తెలియవచ్చింది.

గ్వాలియర్ లో 10 వేల తూటాల స్వాధీనం

గ్వాలియర్ ఆగస్టు 5 (హిస) పోలీసులు స్థానిక తుపాకుల వ్యాపారి వద్దనుండి అనుమతి లేకుండా విక్రయిస్తున్న పదివేల తూటాలను స్వాధీనం చేసుకున్నారు. దానితోబాటు 12 తుపాకులను కూడా స్వాధీనం చేసుకున్నారు.

అక్టోబర్ నుండి గ్రామపంచాయతీల రజతోత్సవాలు

త్వరలో రాష్ట్రస్థాయి కమిటీ నియమిస్తున్నట్లు మంత్రి ప్రకటన

హైదరాబాదు ఆగస్టు 5 (పి.టి.ఐ.) గ్రామపంచాయతీల రజతోత్సవాల నిర్వహణకై త్వరలో రాష్ట్రస్థాయి కమిటీని నియమిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎస్. లక్ష్మణదాస్ వెల్లడించారు.

ఈ విధంగా జిల్లా, బ్లాకు, గ్రామ స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన విలేకరులతో చెప్పారు.

న్యూఢిల్లీలోని అఖిల భారత పంచాయతీ పరిషత్ నిర్ణయం మేరకు దేశమంతటా ఈ ఉత్సవాలు జరుగుతాయి. మన రాష్ట్రంలో వచ్చే అక్టోబర్ 1న ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. 1959 ఫ్రవరి 19వతేదీ ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీరాజ్ వ్యవస్థ ఆరంభమైనందువల్ల ఫిబ్రవరి 19వ తేదిని "పంచాయతీరాజ్ దినోత్సవం"గా పరిగణిస్తారు.

ఈ ఉత్సవాల సందర్భంలో అమలు జరపడానికి పంచాయతీ పరిషత్తు 21 అంశాల కార్యక్రమాన్ని సిద్ధం చేసింది. పంచాయతీ భవనాలు, రోడ్లు, ... నిర్మాణం, పేదలకు నివేశన స్థలాల పంపిణీ చేపట్టడం, ఉపయోగకర కాలువల తవ్వకం, ... గ్రామ రక్షక దళాల ఏర్పాటు వంటి అంశాలు ఈ కార్యక్రమంలో ఉన్నాయి.

నాణాల బిల్లుకు లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ ఆగస్టు 5 (యు ఎన్ ఐ) వెయ్యి రూపాయల విలువవరకు నాణాలను ముద్రించడానికి ప్రభుత్వానికి వీలు కల్పించే భారతీయ నాణాల (సవరణ) బిల్లును నేడు లోక్ సభ ఆమోదించినది.

ప్రస్తుతం పది, ఇరవై, యాభై రూపాయల విలువగల నాణాలు మాత్రమే ముద్రించాలి. ఈ బిల్లుపై వ్యాఖ్యానం ... గిన తర్వాత సమాధానమిస్తూ ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీ చెప్పారు.

ఎన్నికల చట్టం సవరణ బిల్లుకు లోక్ సభ ఆమోదం

సవరణ అంశాలపై గోఖలే వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 5 (యు.ఎన్.ఐ.) న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే ప్రతిపాదించిన అధికార సవరణలతోసహా ఎన్నికల చట్టాల సవరణ బిల్లును లోక్ సభ నేడు ఆమోదించింది.

ఒకరిని సభ్యులుగా ఎన్నికకు నామినేషన్ వేసిన వ్యక్తిని నామినేషన్ వేసిన తేదీనుండి మాత్రమే అభ్యర్థిగా పరిగణిస్తారు.

1951 సంవత్సరపు ప్రజా ప్రాతినిధ్య చట్ట నిబంధనల విషయంలో గల కొన్ని సంశయాలను ... ప్రాతిపదికగా ... చేయు చిన్నములను ... శ్రీ గోఖలే వివరించారు.

ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని, భారతీయ శిక్షాస్మృతిని సవరించడానికి ఉద్దేశించిన బిల్లును లోక్ సభలో ప్రవేశ పెడుతూ శ్రీ గోఖలే ఇలా అన్నారు.

బిల్లు సొంపాదనమయినది. ప్రజా ప్రాతినిధ్య చట్టం 79 (బి) నిబంధన ఇంకా ఎన్నికల కోసం మన, జాతీయ చిహ్నం వినియోగానికి సంబంధించిన ఎనిమిది చర్య గురించిన 123 3 వ నిబంధన, ప్రభుత్వోద్యోగంలో ఉన్న అధికారుల సహాయం పొందడానికి సంబంధించిన అవినీతి చర్య గురించిన 123 (7 వ నిబంధన ఇంకా భారతీయ శిక్షాస్మృతిలో 171వ నిబంధన క్రింద "అవ్యరి" నిర్వచన విషయంలో సవరణలు చేశారు.

ఎన్నికలకు అభ్యర్థిగా పరిగణించడం ఎప్పటినుండి అనే అంశం అస్పష్టంగా ఉన్నందువల్ల ఎవరిని ఏ తేదీనుండి అభ్యర్థిగా పరిగణించాలని ఈ సవరణ స్పష్టపరుస్తున్నది.

ఎన్నికల ఖర్చుల సంబంధించినంత వరకు సవరణలో అభ్యర్థి లేక అభ్యర్థి నియమించిన ఏజెంట్ ఎన్నికల ప్రకటన వెలువడిన తేదీ ఎన్నిక ఫలితం వెల్లడిన తేదిల మధ్య చేసిన ఖర్చు మాత్రమే లెక్కలోకి వస్తుందని కూడా స్పష్టం చేశారు.

ఎన్నికలకు గుర్తులు అభ్యర్థులకు కేటాయిస్తారు. ఒక అధికారిని ఎన్నికల అధికారిగా నియమించారు. ... ఎన్నికలలో ... అనే వాదనకు ఆస్కారం ఉండదని ... మాత్రమే జాతీయ చిహ్నం గుర్తుగా ఉపయోగించరాదని కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నది శ్రీ గోఖలే వివరించారు.

300 సిబ్బందికల ప్రతి పరిశ్రమలో నెలకొగా మినీ సూపర్ బజార్ల ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 5

రాష్ట్రంలో మూడువందలకు పైగా ఉద్యోగులున్న ప్రతి సంస్థలో కేంద్రం ఆదేశం మేరకు ఒకనెల రోజుల్లోగా మినీ సూపర్ బజార్ నిర్వహించగలమని సూపర్ బజార్ల పర్యవేక్షణ మంత్రి ... అవసరమైన వస్తువులు ... సరసమైన ధరలకు అందచేయగలమని సహకార శాఖ మంత్రి శ్రీ టి. లక్ష్మారెడ్డి నేడు చెప్పారు.

నగరంలోని మురికివాడలలో నివసించే వారికి ... ధరలకు సరుకులు అందచేసేందుకు సూపర్ బజార్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుండి సంచార అమ్మకం కేంద్రాలు ఏర్పాటుచేయగలమని శ్రీ లక్ష్మారెడ్డి చెప్పారు.

నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండే నిమిత్తం రాష్ట్రం మొత్తం మీద వచ్చే మూడునెలలలో 183 సూపర్ బజార్లు తెరవడానికి నిర్ణయించామని అంతర్జాతీయ మహిళా సంవత్సర సందర్భంగా ఈ మాసాంతంలోగా మహిళలు నిర్వహించే పధకాలను మినీ సూపర్ బజార్లు తెరవగలమని శ్రీ లక్ష్మారెడ్డి ప్రకటించారు. ఇందులో హైదరాబాద్ లో మూడు సికింద్రాబాద్ లో రెండు విజయవాడ, గుంటూరు విశాఖపట్నం, కాకినాడ, వరంగల్, విజయనగరం పట్టణాలలో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేస్తామన్నారు.

1973-74 సంవత్సరాలలో రాష్ట్రంలోని ఏపం సూపర్ బజార్లు 16 కోట్ల రూపాయల వ్యాపారం జరగగా 1974-75 సంవత్సరాలలో వ్యాపారం 22 కోట్లకు అభివృద్ధి చెందిందని. ఈ సంవత్సరం మూడు 30 కోట్ల రూపాయలవరకు ఉండగలదని ఆయన తెలియచేశారు.

పరిశ్రమలలో పనిచేసే సిబ్బందికోసం హైదరాబాద్ లో ... విజయవాడలో మరొకటి మినీసూపర్ బజారును ఏర్పాటు చేస్తున్నామని కూడా అన్నారు.

కొంతమంది, కూలీలతో వ్యవహరించవల్సిన టిక్కెట్లలో సూపర్ బజార్ సంస్థలో గణనీయమైన మార్పులు తీసుకొని రావాల్సి ఉన్ని లాభాపేక్షలేకుండా సేవాభావంతో వినియోగదారులకు ఉపయోగపడేలా అంకితభావంతో పనిచేయగలమని శ్రీ రెడ్డి అన్నారు.

షర్టింగ్, కోటింగు నిర్ణీత ధరకు సరఫరా

వాణిజ్య మంత్రి చటోపాధ్యాయ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 పి టి ఐ నిర్ణీత ధరలకు లభించేటట్లు ... ప్రభుత్వం పాప్లిన్, షర్టింగ్, కోటింగ్ గుడ్డలను కూడా తీసుకొచ్చే ప్రభుత్వం నిర్ణయించింది.

ఇంతవరకు ... ప్రస్తుతం ... బలహీనవర్గాల వారికి ... ఎక్కువగా ఉపయోగించే ... ఉత్పత్తిని 1974 సంవత్సరంలో 10 కోట్ల చదరపు మీటర్లనుండి 1975 సంవత్సరంలో 16 కోట్ల చదరపు మీటర్లకు పెంచింది.

వాణిజ్య మంత్రి శ్రీ డి పి చటోపాధ్యాయ నేడు రేడియో ప్రసంగంలో ... వివరిస్తూ ఈ విషయం తెలియచేశారు.

అయిదవ పంచవర్ష ప్రణాళిక చివరకు వస్త్ర ఉత్పత్తిలో 25 శాతం అభివృద్ధి సాధించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ... 1978 సంవత్సరంలో ... 1973 ... 18 చదరపు మీటర్లకు పెరుగుతుందని ఆయన వివరించారు.

... 15 శాతం ... అమ్మకం ... 88 ... 1.88 ... 48 శాతం ... పంపిణీ అయినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

1974 ఏప్రిల్ నుంచి 1975 మార్చి వరకు 92 కోట్ల రూపాయల విలువగల గుడ్డ గ్రామాలలోను 80 కోట్ల రూపాయల విలువగల గుడ్డ పట్టణాలలోను పంపిణీ చేసినట్లు ఆయన ప్రకటించారు.

అందగత్తెల మందబుద్ధి

పూనా ఆగస్టు 5 యు ఎన్ ఐ

ఆయాదారుని, రెంతా సుల్తాన్ పరావా అధ్వకుండి ... నిన్న ఫూనా ఫిలిమ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ లో ... ఇదివరకటి స్థానం ... లభిస్తున్నాయి

ఈ ఇన్‌స్టిట్యూట్ వారు మూడేళ్ళ కొత కోర్సులో ... ఈ పరిస్థితి ఏర్పడుతున్నది

ఈయేడు ఇన్‌స్టిట్యూట్ లో ప్రవేశం కోరుతూ 44 మంది యువతులు దరఖాస్తులు పంపుతున్నారు. ... పరీక్షలో ఇద్దరు మాత్రమే 55 శాతం మార్కులు సంపాదించి ... చేరగలిగారు

ఈ పరిస్థితిలో మూడవ ... ఉండివివిది. రెండవది మాలిక ... మూడవది ... ఒక షోనేను చూపి ... జరిగింది

... "శ్రీ సినసమ్" ...

గత సంవత్సరంవరకు ... ఇప్పుడు ... దానిలో ఒకే ... లభిస్తుంది

టోస్లా కమిషన్ నివేదిక ... ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ గిరీశ్ కర్నాడ్ "విభవ్యాశ్ తెలవవని" ... కోర్సులు ... నేడు వరకు ... ఉన్నాయి.

ఎగుమతులు అభివృద్ధి పరచడానికి లైసెన్సింగ్ విధానం సడలింపు

వాణిజ్య వ్యవహారాల బోర్డు సమావేశంలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 5 యు ఎన్ ఐ దేశపు ఎగుమతులను పెంచడానికి లైసెన్సింగ్ పద్ధతిని రద్దు చేయడానికి ఈ సందర్భంగా ఒక నియమ నిబంధనలను సడలించడానికి ప్రభుత్వం సంకల్పించింది.

వాణిజ్య వ్యవహారాల బోర్డు ప్రత్యేక సమావేశంలో పారిశ్రామిక వ్యాపార వర్గాల ప్రతినిధులను ప్రధాని ఈ సమావేశాన్ని తెలిపారు. విదేశాలకు ఎగుమతి చేసే 800 సరుకుల విషయంలో లైసెన్సులు తీసుకోవలసిన అవసరం ఉండదు. ఈ పద్ధతిని రద్దు చేయడమే కాక ఎగుమతులకు సంబంధించిన నియమ నిబంధనలను సరళం చేస్తారు.

ప్రభుత్వం ఎగుమతి విధానాన్ని, పద్ధతులను సరళంగా సమర్థంగా సుస్థిరంగా అమలు చేయడానికి వీలుగా చేయడానికి ... ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం చేసే వాణిజ్య పారిశ్రామిక వర్గాలపై కఠిన చర్యలను తీసుకోగలమని దిగుమతి పౌకర్యాలను దుర్వినియోగం చేసే వారిని కూడా కఠినంగా శిక్షించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తెలిపారు.

ఎగుమతులను పెంచి పటిష్ట పది శాతం పెంపొందించే ప్రాతిపదికపై అవతరించడం ... కృషి చేయాలని ప్రధాని కోరారు. ఎగుమతుల విస్తరణకు ప్రత్యేకంగా వ్యయం అధారిత అవసరమే మన లక్ష్యమని ఆమె వివరించారు.

మన ఎగుమతి దిగుమతి వాణిజ్యంలో ఏకలోటును పూడ్చాలని ఈ నిమిత్తమే ఎగుమతులను పెంచాలన్న అవసరం ఉందని ప్రధాని తెలిపారు.

ఎగుమతులలో అభివృద్ధి

1974-75లో మన ఎగుమతులు ఐరోపా ... దేశాలకు మూడింట ఒకవంతు ... ఆసియా దేశాలకు 121 శాతం పెరిగాయి. ఆసియా దేశాలకు ఈ కాలంలో చేసిన ఎగుమతుల విలువ 188 కోట్ల రూపాయలు మూడింట 47 కోట్ల రూపాయల విలువచేసే సరుకులను 81 కోట్ల రూపాయల విలువ చేసే సామగ్రిని ప్రధానంగా పెంచడానికి ... ఎగుమతి చేశాం.

లాటిన్ అమెరికా దేశాలకు 98 శాతం ఉత్తర అమెరికా దేశాలకు 19 శాతం తూర్పు యూరప్ దేశాలకు 48 శాతం ఆసియా దేశాలకు 65 శాతం ఎగుమతులు పెరిగాయి.

రాష్ట్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ సౌకర్యాల విస్తరణ

హైదరాబాద్, ఆగస్టు 5 (పి. టి. ఐ.) ఆంధ్రప్రదేశ్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజర్వు కింద పేదరికం ... 127 కోట్ల రూపాయలుగా అడ్వాన్సులు ... 120 కోట్లు.

బలహీనవర్గాలు. చిన్న ... చేతి పరిశ్రమలకు ఏర్పాటు చేయడానికి ... 80 శాతం ... అందచేసింది.

ఈ బ్యాంకు గ్రామీణాభివృద్ధి ... గ్రామాలలోని చిన్న వ్యాపారస్తులు ... బలహీనవర్గాలవారు ... పెంపొందించడానికి చర్యలు చేపట్టారు.

రాష్ట్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 220 శాఖలు 145 గ్రామీణ ... వ్యవసాయదారులకు 27 కోట్ల ... పరిశ్రమలకు 46 కోట్ల ... రుణాలు అందచేసింది.

ఈ బ్యాంకు ... కూలీలు, కుమ్మరివారు, పూల వ్యాపారులు ... చెప్పులు కుట్టేవారు, రిక్షా వ్యాపారులు ... రుణాలు ఇచ్చింది.

ఈ బ్యాంకు గ్రామీణ ప్రాంతాలలో తమ సేవలను విస్తృతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖతో కలసి రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఈ బ్యాంకు కృషి చేస్తున్నది.

హోదాబట్టి సీరారంగు

హోబార్ట్ ఆగస్టు 5 హిస గోవా ప్రభుత్వ అధికారులు వారి వారి హోదాను తెలిపే ... రంగుల ... ధరించాలని గోవా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

కార్యదర్శులు, సీనియర్ అధికారులు ... పచ్చరంగు ... మిగిలిన అధికారులు ఎరుపు ... ఉపయోగించాలని ఆదేశాలు జారీచేశారు.

ఆదాయం వివరాలు వెల్లడి చేయని నేరానికి శిక్ష, జరిమానా

మద్రాస్, ఆగస్టు 5 యు ఎన్ ఐ 1 1 లక్షల వరకు అదాయం పన్ను అధికారులకు ... వివరాలు ... తెలియచేయనందుకు ... ఇద్దరు వ్యాపారులకు ... న్యాయస్థానం ... నెలల జైలు శిక్ష రెండు వందల రూపాయల జరిమానా విధించారు.

విజయవాడలోని రైల్వే ఫలహారశాలల మేనేజర్ సస్పెన్షన్

హైదరాబాద్ ఆగస్టు 5 యు ఎన్ ఐ విజయవాడలోని డిపార్ట్ మెంటల్ రిఫ్రెష్‌మెంట్ రూమ్‌లో ... ఫలహారశాలల మేనేజర్‌ను ... రైల్వే ... సస్పెండ్ చేశారు.

20 రూపాయల నోట్లను ముద్రించ ప్రయత్నించిన ఐదుగురి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 5 (యు ఎన్ ఐ) ఇరవై రూపాయల దొంగనోట్లను ముద్రించడానికి తయారుచేసిన ... ప్లేట్లను ... ఐదుగురిని అరెస్టు చేశారు.

అరబ్ గెరిల్లాలపై ఇజ్రాయెల్ దాడులు

బీరూట్ ఆగస్టు 5 యు ఎన్ ఐ దక్షిణ లెబనాన్ లోని అరబ్ గెరిల్లాల పై ఇజ్రాయెల్ సైనికులు విమానదళాలు ... దాడులు ... అరబ్ గెరిల్లాలు ... ఎదురు దాడులు జరిపారు.

ఇజ్రాయెల్ దాడులవల్ల ... లెబనాన్ సైనికాధికారులు ఐదుగురు ... లెబనాన్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

పన్ను ఎగవేతదార్లకు ఎక్సైజు మంత్రి హెచ్చరిక

విజయవాడ ఆగస్టు 5 యు ఎన్ ఐ పన్నులు ఎగవేసే వారిని ప్రభుత్వం అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయడానికి ... రాష్ట్ర ఎక్సైజు శాఖ మంత్రి ... పురుషోత్తమ రెడ్డి నేడు హెచ్చరించారు

... రూపాయల మేరకు పన్ను బకాయిలు ... ఆయన విలేకరులతో తెలిపారు.

పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకునకు విస్తృతాధికారాలు

రిజర్వు బ్యాంకు పరిధినుండి వేరుచేస్తూ లోక్ సభలో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 5 ... ప్రభుత్వ ఆర్థిక సంస్థల కాసరాలు ... బిల్లును లోక్ సభ నేడు ఆమోదించింది.

రిజర్వు బ్యాంక్ నుంచి పారిశ్రామికాభివృద్ధి బ్యాంకును వేరుచేసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ... సంస్థల కార్యకలాపాలను సమన్వయపరచడానికి ఈ బిల్లు తోడ్పడుతుంది.

పరిశ్రమల అభివృద్ధి అఖిలభారతస్థాయిలో ... ప్రభుత్వరంగంలోని బ్యాంకులతో సన్నిహిత సహకారాన్ని ... పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు ప్రధాన ఆర్థిక సంస్థగా ... నిర్వహించవలసిన సమయం ఆసన్నమైనదని కేంద్ర ఆర్థిక మంత్రి ... లోక్ సభలో తెలిపారు.

... పరిశ్రమల అభివృద్ధికి ... ప్రధానమైన ... తోడ్పడుతుందని కూడా ... ప్రభుత్వ ... పేర్కొన్నారు.

ఈ బిల్లు ఆమోదం వల్ల ... పారిశ్రామిక అభివృద్ధి ప్రధాన బ్యాంకుగా ఇతర ఆర్థిక సహాయసంస్థలు దానికి అనుబంధంగా ఏర్పడి పెట్టుబడులకు పునర్ వ్యవస్థీకరించి ... ఆర్థిక మంత్రి తెలిపారు ... పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు ... పరిశ్రమలకు ... రుణాలు ఇవ్వగలదని ఆయన వివరించారు.

ఈ బ్యాంకు ఇతర ఆర్థిక సంస్థల డైరెక్టర్ల బోర్డులలో ... ఉంటారని ... ఆయన తెలిపారు.

పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకుకు ... రిజర్వు బ్యాంకు ... కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయడం ... కేంద్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకుకు ... 40 కోట్ల రూపాయలను చెల్లిస్తుంది.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుకు ప్రత్యేకంగా డైరెక్టర్ల బోర్డు ఉంటుంది.

మిల్లు ఉత్పత్తి ధరకే నూలు సరఫరా

కేంద్రం అంగీకరించినట్లు చేనేత మంత్రి కె. వి. కేశవులు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి టి ఐ) కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ... మిల్లు ధరకే ... నూలు సరఫరా చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించిందని రాష్ట్ర చేనేత పరిశ్రమల శాఖ మంత్రి కె వి కేశవులు నేడు విలేకరులకు తెలిపారు.

ప్రభుత్వం తీసుకొనే ఈ చర్యవల్ల చేనేతకారులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని ... తెలిపారు.

(మిగతా 6వ పేజీలో)

పంచాంగం

బుధవారం ఆగస్టు 6

శ్రీ స్వస్తి శ్రీ చాంద్రమాన రాక్షస నామ సంవత్సరం ఆషాఢ కృష్ణ చతుర్థి రా. గం. 8-44 నిం. వరకు తదుపరి అమావాస్య. పునర్వసు మధ్యాహ్నం గం. 1-00 నిం. వరకు తర్వాత పుష్యమి. వర్జ్యం రాత్రి గం. 8-18 నిం. నుండి గం. 9-44 నిం. వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా ఉండును.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభ మునకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము కాదు.

మధ్యాహ్నం సాయంత్రం విషయములు స్త్రీ రంగ సంబంధ విషయములకూ, అధికారంగ సరళతా శుభము కాదు.

వ్యాపార రంగం:- వెండి బంగారములు, స్టాకులు, షేర్లు ధర తగ్గును. నూనెలు, నూనెగింజలు, ప్రత్తి, జనపనార ధర యథా తథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, ఆగస్టు 6

వరకట్న దురాచారం

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు మొన్న లోక్‌సభలో ప్రసంగిస్తూ ఈ వరకట్నం వంటి సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి ఇదే సరియైన అదను అన్నారు:- తీవ్రమైన చర్యలు తీసుకోవచ్చునన్నారు:- వరకట్నం తీసుకున్న తండులకు కాని, యువకులకు కాని ప్రభుత్వోద్యోగాలు నిరాకరించవచ్చునన్నారు:- మహా డంబరంగా, పటాటోపంతో జరిగే వివాహాలకు హాజరు కాకూడదని పార్లమెంట్ సభ్యులు ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు:- అట్టహాసమైన ఖర్చుతో జరిగే ఆడంబర వివాహాల గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు కూడా ఇటీవల వేరొక సందర్భంలో ప్రస్తావించారు:- దేశం పేదరికంలో ఉండగా కొందరు వివాహాడంబరాలకై లక్షలకొలది డబ్బు మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చు పెట్టడాన్ని విమర్శిస్తూ అలాంటి వృధా ఖర్చులు మానుకొని డబ్బును ఆదాచేసి, ఉత్పత్తిని పెంచే కార్యక్రమాలకు పెట్టుబడి పెట్టాలని, పిల్లల చదువుకోసం ఉపయోగించాలనీ, ప్రధాని సూచించారు:- ఈమధ్య మరొక సందర్భంలో మాటాడుతూ వరకట్న దురాచారాన్ని అమానుషంగా ఖండించారు:- వరకట్నం ఇచ్చిపుచ్చుకోవడాన్ని నిషేధిస్తూ ఇప్పటికే ఒక శాసనం ఉంది:- కాని అది కేవలం నిరుపయోగంగా మిగిలిపోయింది:- దాన్ని అమలు జరపడం అసాధ్యం:- వివాహాలలో ఆడంబరత్వం అనేది వేరే సమస్య:- ధనిక వర్గాలవారు తమ ధన దర్పాన్ని ప్రదర్శించాలని ఉవ్విళ్ళూరుతూ ఉంటారు:- ముఖ్యంగా అవినీతి మార్గంలో లక్షలాదిరూపాయలు సునాయాసంగా సంపాదిస్తున్న వారు రకరకాల వినోదాలమీద అనవసరపదర్థాలలో డబ్బు ఖర్చుపెడతారు:- ఏదోసాకు చెప్పి విలాస హోటళ్ళలో పెద్ద పెద్ద విందులిస్తారు- అలాంటి చోట మత్తు పానీయాలు మంచినీటి ప్రాయంగా ప్రవహిస్తాయి:- పుట్టిన దినం పేరిట వందలాది బంధుమిత్రులకు — తిండి ఎక్కువైన వారికి — మనంగా విందులిచ్చి ఆహార పదార్థాలు వృధా చేస్తూ ఉంటారు అక్రమ ధనం పుష్కలంగా ఉన్నవారు ఎంత విలాసంగానైనా జీవించగలరు:-

వరకట్నమనే దురాచారం కొంచెంలిన్నమైనది:- అది ధనిక వర్గాలకే పరిమితంకాలేదు:- మధ్య తరగతివారిని సామాన్య తరగతి వారిని కూడా వేధిస్తున్నది:- ఈ దురాచారం వల్ల వేలాది మధ్య తరగతి కుటుంబాలు సర్వనాశనమైనాయి:- ఇంకా అవుతున్నాయి:- ఈ దురాచారం ఎన్నడు సాంతంబవుతుందో కాని కనీసం ఈ శతాబ్దం ఆరంభం నుండి మధ్య తరగతి కుటుంబీకులను భూతంవలె వేధిస్తున్నది- దీనివల్ల ఎన్నో సంసారాలు చెలారిపోతున్నాయి:- అమాయిక యువతులకు వివాహాలు కావడంలేదు:- ఎందరెందరో సంమ సంస్కర్తలు వెలిశారు:- ఈ దురాచారాన్ని ఎదిరించారు:- కానిఫలితంశూన్యం:- గడచిన 20సంవత్సరాల నుండి ఇది మరీ ప్రచండంగాతయారైనది:- కట్నం రేటు అమానుషంగా పెరిగిపోయాయి:- శుద్ధ స్కూలు ఫైనలు ప్యాసైన వరుడికి ఇన్నివేలు:- పట్టభద్రుడికి ఇన్నివేలు:- మెడికల్, ఇంజనీరింగ్ పట్టభద్రులైన వరునికి కోలెడన్నివేలు:- మన రాష్ట్రంలో కొన్ని కులాలలో వరకట్నం లక్షల రూపాయల మీద ఉంటుంది:- కొడుకును కన్న అదృష్టానికి వరుని తండ్రి అతడిని పెండ్లి మార్కెట్‌లో వేలం వేస్తాడు:- కూతుర్ని కన్న దురదృష్టానికి ఆమెతండ్రి తన సర్వస్వాన్ని విక్రయించి, అప్పులుచేసి కట్నం చెల్లించి చివరకు బికారి అవుతాడు:-

ఈ అమానుష దురాచారం లక్షలాదిమధ్యతరగతికుటుంబాల కొంపలు కూలుస్తున్నది:- విచారకరమైనదేమిటంటే ఈ విషయంలో నేటి యువతరంపరమ స్వార్థంతోవ్యవహరిస్తున్నారు:- వివాహం మార్కెట్ నుండి వీలైనంత ఎక్కువ రాబట్టడం వాళ్ళ ఏకైక ధ్యేయం:- ఆధునిక యువకుల ఆధునికత్వం కేవలం వాళ్ళ దుస్తులకే పరిమితం:- దాలామందికి విలాసంగా దుస్తులు వేసుకోవడం, సినిమాలలో అసభ్యంగా చిత్రించిన సెక్సునూ, హింసనూఆరాధించడంతప్ప వేరే ధ్యేయాలూ, ఆదర్శాలూ లేవు:- ఈ దురాచారాన్ని రూపుమాపడానికి ఆధునిక యువతులు కూడా సంఘటితం కాలేకపోతున్నారు:- 1975 ప్రపంచ మహిళా సంవత్సరం:- కనీసం ఈ సంవత్సరంలోనైనా మన దేశంలో వరకట్నదురాచారాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం అవసరం:- శ్రీ సుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లు ఇలాంటి సాంఘిక దురాచారాలు రూపుమాపడానికి అత్యవసర పరిస్థితి ఎంతో ఉపకరిస్తుంది:- అత్యవసర పరిస్థితిలో కూడా దాన్ని అరికట్టలేకపోతే ఇకదీన్ని నిర్మూలించడం ఎవరిసాధ్యమూ కాదు:- వీలైనంత త్వరలో కఠినమైన శాసనం ఈ విషయంలో రావాలి: కట్నాలు తీసుకునే యువకులకు ప్రభుత్వోద్యోగాలు మాత్రమే నిరాకరిస్తే చాలదు:- ఇంకా కఠినమైనశిక్షలు కావాలి:- ప్రభుత్వం ఈ విషయంలో పటిష్టమైన శాసనాన్ని ప్రవేశపెట్టి దురాచారాన్ని రూపుమాపగలిగితే లక్షలాది మధ్య తరగతి కుటుంబీకుల కృతజ్ఞతలూ, అసంఖ్యాక యువతుల కృతజ్ఞతలూ అందుకుంటుంది:- దీని నిర్మూలన వల్ల సంఘంలో కట్న కొంత తగ్గుతుంది:-

ఖమ్మం జిల్లాలో దొంగల ముఠా అరెస్టు

ఆంధ్రభూమి విలేకరి

ఖమ్మం, ఆగస్టు 6

ఖమ్మం మధిర, ఇతర ప్రాంతాలలో పెక్కు దొంగతనాలు చేసిన ఎదుగురితో కూడిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. సిరిపురానికి చెందిన సతుపాటి నాగులు, సతుపాటి గురుస్వామి, పిడి బాబూరావు కోట వెంకులు అనే వ్యక్తులు ఈ ముఠాలో ఉన్నారు.

15 వేల రూపాయల విలువచేసే వెండి బంగారు నగలు, ఇతర వస్తువులు సొమ్ము గుం పోలీసులు వీరినుండి స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక-సాంఘిక రంగాలలో శీఘ్రగతిన అభివృద్ధి సాధన

పంచాయత్ సంస్థల అధికారుల పూర్తి సహకారానికై మంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 5

జనసామాన్యానికి జీవనావసర సామగ్రి అందించే వ్యవసాయ కార్యక్రమాల వంటి ఉత్తమ ధనిక కులాల అవల, బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాల కేటాయింపు అమలు వంటి కార్యక్రమాల అమలు పంచాయత్ రాజ్ సంస్థలు తీసుకోవలసిన అవశ్యకత ఉందని రాష్ట్ర పంచాయత్ రాజ్ మంత్రి ఎల్. లక్ష్మణదాస్ తెలిపారు.

పంచాయత్ రాజ్ మంత్రి నేడు జిల్లా పరిషత్ అధ్యక్షులు జిల్లా పంచాయత్ ఆఫీసర్ల రెండురోజుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఈ దేశంలో ప్రధాని ఇరువది అంశాల కార్యక్రమ అమలుకు పూర్తి సహకారాన్ని ఇవ్వవలసినదిగా అధికారులను ఆయన కోరారు. పంచాయత్ రాజ్ మంత్రి ఈ సమావేశం ప్రారంభిస్తూ ఈ విషయంలో ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. అత్యవసర పరిస్థితి కాలంలో సాంఘిక, ఆర్థిక రంగాలలో శీఘ్రగతిన అభివృద్ధి సాధనకు పంచాయత్ సంస్థలు కృషి చేయాలని శ్రీ లక్ష్మణదాస్ అన్నారు.

పంచాయత్ సంస్థలు తీసుకోవలసిన కర్తవ్యాలను తీసుకోవాలని పంచాయత్ సంస్థలు ప్రభుత్వంగా ఉండే ఈ సామాజిక అవకతవకలను అవినీతి విధానాలను నిర్మూలించవలసి ఉంటుందని ఆయన అన్నారు. ప్రధాన దిక్కోణంలో గ్రామాలకు జీవనావసర సామగ్రిని తీసుకువెళ్ళి పంపిణీ చేయడం ద్వారా దుర్వినియోగం చేసిన సంఘటనలు ప్రభుత్వం దృష్టికి తేవాలి అని ఆయన అన్నారు.

పంచాయత్ రాజ్ సంస్థల అధికారులు, అనధికారులు ప్రజలకు భూసంస్కరణల గురించి తెలియజేయాలని మిగులు భూముల స్వాధీనం అయిన వారి మిగులు భూములు స్వాధీనంగా అప్పగించేలా చేసే బీదలకు పంపిణీ చేయాలని మంత్రి తెలియజేశారు.

వ్యవసాయ కూలీల కనీస వేతనాల అమలు జరిపించే బాధ్యతను కూడా పంచాయత్ రాజ్ సంస్థలు తీసుకోవాలని మంత్రి లక్ష్మణదాస్ అన్నారు. కనీస కూలీలను చెల్లించని వారిపై ప్రభుత్వం చర్య తీసుకోగలదని గ్రామీణ జనాభాలో అధిక భాగమున్న చేనేత పనివారి సమస్యలను పంచాయత్ రాజ్ సంస్థలు తెలుసుకొని వాని పరిష్కారానికి తోడ్పడాలని ఆయన కోరారు.

బలహీనవర్గాలకు ఇండ్లస్థలాలను ఇప్పించడంలో పంచాయత్ రాజ్ సంస్థల అధికారులు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవాలని పంచాయత్ రాజ్ మంత్రి అన్నారు.

పంచాయత్ సంస్థలను సమర్థవంతంగా నిర్వహించవలసిన అవసరాన్ని వివరిస్తూ, ఈ సంస్థల అధికారులు పరువుగా అవినీతి రహితంగా వ్యవహరించాలని అవినీతికి తావు ఇవ్వరాదని శ్రీలక్ష్మణదాసు కోరారు.

షెడ్యూలుకులాలు తెగలవారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు.

ప్రధాని ఇరువది అంశాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు జరుపడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని అధికారులు పూర్తిగా సహకరించి జరిపించాలని మంత్రి కోరారు.

ప్రధాని ప్రతిపాదించిన ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని సంతృప్తికరంగా అమలుచేసేందుకు వీలుగా పంచాయతీరాజ్ వ్యవస్థలో తీవ్రమయిన మార్పులు చేయవల్సినట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాస్ తెలిపారని హిందూస్థాన్ సమాచార్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

పంచాయతీరాజ్ వ్యవస్థ కార్యకలాపాలు సంతృప్తికరంగా లేవని అభివృద్ధి కార్యక్రమాలకు అనుకొన్నమేరకు సాధించలేకపోతోందని విచారం వెలిబుచ్చారు. అమలులో ఎంతవరకు బహిరంగపరచాలని వెల్లడిస్తూ, రాష్ట్రంలో వివిధ పంచాయతీలను పర్యవేక్షించే నిమిత్తం ప్రత్యేక దళాలు నియమిస్తున్నామని పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేయగలమని ఆయన చెప్పారు.

ఒరిస్సాలో మాదిరిగా నిత్యజీవితావసర వస్తువులు పంచాయతీల ద్వారా పంపిణీ చేసే విధానాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించి ప్రయోగాత్మకంగా ముందు పది పది హేను సమితులలో ఈ కార్యక్రమం ప్రారంభించనున్నారని ఆయన తెలియజేశారు.

మరాఠా సేనాని భావు 3వ పానిపట్టు యుద్ధంలో చనిపోలేదని వెల్లడి

చండీగఢ్ ఆగస్టు 5 యు.ఎన్.ఐ.

మూడవపానిపట్టు యుద్ధంలో అహమ్మద్‌షా అబ్దాలితో పోరాడిన మరాఠా సేనాని సదాశివరావుభావు, చరిత్రకారులు భావిస్తున్నట్లుగా యుద్ధంలో చనిపోలేదు.

హర్యానాకు చెందిన చద్దాంబ్ గ్రామంలో ఒక సాధురూపంలో ఆయన జీవితకాలం గడిపారని ప్రముఖ జానపదసాహిత్యవేత్త శ్రీ దేవీశంకర ప్రభాకర్ జరిపిన పరిశోధనలో వెల్లడయింది.

హర్యానాకు చెందిన వివిధ వీరరసప్రధానమైన జానపదగీతాలు ఇతర చారిత్రక ఆధారాలను పునస్సమీక్షించుకొని ఈ పరిశోధన జరిగింది. మూడవపానిపట్టు యుద్ధాన్ని వివరించే ఒక జానపద గీతాన్ని బట్టి భావు సేనాని యుద్ధంలో మరణించలేదని నిర్ధారణకు వచ్చారు. ప్రస్తుతం ఈ గీతాన్ని "భావు గీతం"గా పిలుస్తున్నారు యుద్ధాన్ని అంకితంచేసినవారు చెప్పినదాన్ని ఆధారం చేసుకొని సాగిపోయే విలాస్ "నిగాహి" అనే జానపదకవి ఈ గీతాన్ని రచించారు.

భావు సేనానికి సంబంధించిన ఈ సత్యాన్ని విదేశీయులెవరూ చరిత్రకెక్కించలేదు కాని "ప్రజా కళాకారులు" ఈ గీతాన్ని నాటినుండి నేటివరకు గానం చేస్తూవస్తున్నారు కాబట్టి శాసనం ఇప్పటికైనా బయటపడినది.

స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన వివిధ జానపద గీతాలను కూడా శ్రీ ప్రభాకర విస్తృతంగా పరిశోధన సలిపారు. విదేశీపాలనకు వ్యతిరేకంగా హర్యానాలో సాగిన ప్రజాఉద్యమాలు వెలుగులోకి వచ్చుటకు ఈ గీతాలవల్ల తెలుస్తున్నది. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో హర్యానా ప్రముఖ పాత్ర వహించినట్లు వీటివల్ల విశదమవుతున్నది.

ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో హర్యానాకు చెందిన రాజులు, నవాబులు పాల్గొన్నారు. రాజా నహార్‌సింగ్, రావుతులారాం, రుస్తుమ్ అలీఖాన్ వీరగాధలు జానపదగీతాలు మాత్రమే భూమిక వారిదేనని విరోధించి త్యాగాలను తెలియజేసాయి. నాటి రాజులు బ్రిటిష్ వారితో తలపడిపోయి స్వాతంత్ర్యపోరాటాలు జరిపినట్లు కృషిచేసారు. 1857 సంవత్సరానికి పూర్వం ఆంగ్లేయుల యొక్క వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో విశదాలు ఈ గీతాల ద్వారా తెలియచేస్తాయి. అనేకమంది వీరుల పేర్లను "భావుర్ పేరుసింగ్" పేరుగల గీతంలో తెలుసాయి.

చరిత్రకారులు జానపదసాహిత్యవేత్తలు సాగిన జానపద గేయాలపై గాఢంగా పరిశోధనలు జరిపి చారిత్రక సత్యాలను బయట పెట్టవలసిన ఆవశ్యకతగురించి శ్రీ ప్రభాకర్ నొక్కి చెప్పారు.

13 నుండి దేశంలో నేపాల్ విదేశాంగ మంత్రి పర్యటన

న్యూఢిల్లీ ఆగస్టు 5 యు.ఎన్.ఐ.

నేపాల్ విదేశాంగ మంత్రి కృష్ణరాజ్ ఆర్యాల్ ఈ నెల 13 నుండి 17 వరకూ భారతదేశంలో పర్యటించనున్నారు మన విదేశాంగమంత్రి శ్రీ చవాన్ ఆహ్వానంపై ఆర్యాల్ ఈ పర్యటనకు వస్తున్నారు.

ఈ సందర్భంగా ఉభయదేశాలకు సంబంధించిన పలు విషయాలపై చర్చించే అవకాశముంది.

ఆర్యాల్ రాకవల్ల ఉభయదేశాల సంబంధాలు పటిష్టపరచడానికి కూడా అవకాశమేర్పడుతుంది ముఖ్యంగా ఈ సందర్భంలో, ఉభయ అలీనదేశాల వైఖరి గురించి చర్చించవచ్చు.

శాంతిమండలంగా నేపాల్ ప్రకటన సమస్య

ఖాట్మండు (పి.టి.ఐ.)

నేపాల్‌ను శాంతిమండలంగా ప్రకటించాలని ఏడాది క్రితం నేపాల్‌రాజు చేసిన ప్రతిపాదనకు స్నేహిత దేశాల మద్దతును సాధించేందుకు వారితో సంప్రతింపులు జరిపే విషయంపై ఆయాదేశాలలో గల తమ దౌత్య ప్రతినిధులకు తగు ఆదేశాలిచ్చి నట్లు విదేశాంగమంత్రి ఆర్యాల్ ఇటీవల నేపాల్ రాష్ట్రీయ పంచాయత్‌లో తెలియపరిచారు అయితే ఇక్కడి శాంతిమండలం అన్నదానికి నేపాల్ అనేక అను కూల విశ్వ దనం దొరుకుతుందని ఆశాభావం అన్నట్లు నేపాల్ వార్తా సంస్థ ఆర్.ఎస్.ఎస్. తెలియజేసింది.

ప్రస్తుతం స్విట్జర్లాండు, ఆస్ట్రియా లావోస్‌లు శాంతిమండలంగా ఉన్నాయని అందుకు తగ్గ చరిత్ర వాటికిగలదని ఆర్యాల్ అన్నారు. శాంతిమండలంగా నేపాల్ ప్రకటన సమస్యానకు చైనా మద్దతు సంపాదించినందుకు ఆయనహర్షాన్ని వెలిబుచ్చారు.

తిరుపతి దేవుని బంగారు కానుకల కరిగించి అమ్మడానికి అనుమతి

హైదరాబాదు, ఆగస్టు 5 పి.టి.ఐ.

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకగా అర్పించిన బంగారు నగలు వస్తువులను స్వర్ణ విక్రయం ఒక పద్ధతి ప్రకారం అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. బాంబే నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిలో బంగారం అమ్మకం ద్వారా వచ్చే ధనాన్ని అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం దేవస్థానం ఉపయోగించుకోవలసి ఉంటుంది బంగారాన్ని కరిగించడానికి దేవస్థానం వారు విజ్ఞప్తి చేశారు. బంగారం అమ్మకంవల్ల వచ్చే ధనాన్ని అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం దేవస్థానం యాజమాన్యం వినియోగించదలచుకున్నది. బంగారాన్ని కరిగించడానికి దేవస్థానంవారు ఢిల్లీలోని స్వర్ణ నియంత్రణ అధికారులనుండి అనుమతి పొందారు బొంబాయి మార్కెట్‌లో ఈ బంగారాన్ని విక్రయించుతారు రాష్ట్ర దేవాదాయ శాఖాధికారులు కూడా ఈ బంగారు నగలు కరిగించడానికి దేవస్థానానికి అనుమతి ఇచ్చారు.

మద్రాస్‌లో 8 ధనవంతుల విలువ మదింపు పూర్తి

ఆదాయంపన్నుఅధికారుల వివరణ

మద్రాస్, ఆగస్టు 5 (పి.టి.ఐ.)

ఆదాయంపన్ను అధికారులు గతవారం రోజులలోను ఆడంబరంగా నిర్మించిన ఎనిమిది భవనాల విలువ మదింపు పూర్తిచేశారు.

ఈ భవనాల నిర్మాణ వ్యయాన్ని సుమారు 40 లక్షలదాకా తగ్గించి చూపించారని, వాటి వస్తుత మార్కెట్ విలువ 75 నుండి 80 లక్షలదాకా ఉంటుందని ఆదాయంపన్ను అధికారులు చెప్పారు.

ఈ భవనాలలో అమర్చిన ఖరీదైన విలాసవస్తువులు అలంకరణలను మదింపు చేయడంలో అధికారులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నవని, ఇంతవరకు మూడు భవనాల విషయంలో అధికారులు నివేదికలు సమర్పించారని అధికారులు ఆయా మూలాల సంపదపన్ను పై పునః పరిశీలన ప్రారంభమయినదనీ ఆదాయంపన్ను అధికారి చెప్పారు.

మద్రాసు నగరంలో ఆదాయంపన్ను అధికారులు గుర్తించిన 750 భవనములలోను మూడువందలభవనములను క్రమంగా పరిశీలించి, విలువ మదింపు వేయాలని నిర్ణయించినది వీటిలో ముందు 70 భవనాల విలువ ఇప్పుడు మదింపు వేస్తున్నారు.

కేన్సర్ చికిత్సకు దేశీయవైద్యం

పరిశోధనల సమన్వయ బృందం ఏర్పాటు

న్యూఢిల్లీ ఆగస్టు 5 (యు.ఎన్.ఐ.)

హోమియోపతి వైద్య, యునాని పద్ధతులద్వారా కేన్సర్‌వ్యాధి నివారణకోసం చేయాలని జరుగుతున్న పరిశోధనలను సమన్వయపరచి తగు సలహా లిచ్చేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ ఒక బృందాన్ని నియమించనున్నది ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ కేన్సర్ చికిత్సా పద్ధతుల పరిశోధనపై జరిగిన ఒక సమావేశములో నిన్న ప్రసంగిస్తూ చెప్పారు.

లక్నోలో భారత బంగ్లా, శ్రీలంక శాస్త్రజ్ఞుల సెమినార్

లక్నో, ఆగస్టు 5 (యు.ఎన్.ఐ.)

భారతదేశం, శ్రీలంక బంగ్లాదేశ్‌లకు చెందిన ఇరవై మంది శాస్త్రజ్ఞులు కొంతమంది కెనడా నిపుణులు ఇక్కడ శాస్త్రీయ గంధరవన విషయంపై వారం రోజుల పాటు సెమినార్‌ను నిన్న ఇక్కడ ప్రారంభించారు.

ఈ సెమినార్‌లో నిన్న ఉదయం సమావేశంలో మందుల విధానం గురించి ఆరంగంలో పరిశోధన గురించి చర్చించారు ధాన్యాలు, విత్తనాలు, పంటలకు తగులు పోకడాన్ని గురించి నిన్న మధ్యాహ్న సమావేశంలో డాక్టర్ ఒ.పి. మల్, డాక్టర్ అగర్వాల్ ప్రసంగించిన అనంతరం, శాస్త్రీయ అంశాలపై కెనడా దళం చిత్రాలను కొన్నింటిని ప్రదర్శించారు.

కె.వి. కేశవులు ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఉత్పత్తిదర ఎంత అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన విల్లుపిల్లకు అధికంగా విధంగా ఉండవని ఈ వివరాలను చదివి చదువనికి హైదరాబాద్ లేక కొచ్చిన్‌లలో షిప్‌యార్డ్ వాడిరాష్ట్రాల దేవేంమంతులసమావేశాన్ని ఏర్పాటుచేసున్నామని తెలిపారు ఈ సమావేశానికి కేంద్రప్రభుత్వ సహకార కారి ప్రతినిధులు హాజరవుతారని జాతీయ చేనేత సమాఖ్య విశ్వేశ్వరాన్ని పాల్గొంటారని మంత్రి కేశవులు చెప్పారు. బహుశా ఈ సమావేశం ఈనెల 19వ తేదీన ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు.

చేనేత పరిశ్రమకు సంబంధించిన అధికారులుకూడా ఈసమావేశానికి హాజరయి నూలు ఉత్పత్తి ధరను నిర్ణయించి నూలు వస్త్ర పంపిణీ ఏర్పాటును రూపొందించ నున్నట్లు తెలుస్తున్నదని మంత్రి కేశవులు తెలిపారు.

చేనేత పరిశ్రమకు అభివృద్ధి కమిషనర్ నియామకం త్వరలో జరుగగలదని ఆయన అన్నారు.

కొన్నిరకాల ధోవతులను చీరలను చేనేత పరిశ్రమకై రిజర్వు చేసారని గ్రామీణ చేనేత సహకార సంఘాలను వీని నేతకై నియోగిస్తారని మంత్రి కేశవులు చెప్పారు.

ఈరకాలు ఉత్పత్తిచేసే చీరలు ధోవతులు అంచులో వస్త్రం పంపిణీ కార్యక్రమం వారికి అప్పగిస్తే 10 నుండి 20 శాతంవరకు ధరలు తగ్గవచ్చునని ఆమేరకు వారికి లాభం చేకూరుతుందని మంత్రి అన్నారు.

ప్రధానితో కర్నాటక గవర్నర్ సమాలోచనలు

న్యూఢిల్లీ ఆగస్టు 5 యు.ఎన్.ఐ.

కర్నాటక గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలిసికొని రాష్ట్రంలోని పరిస్థితి గురించి ఆమెకు తెలియజేశారు.

రాష్ట్రపతి శ్రీ ఫకుద్దీన్ అలీఅహమద్‌ను కొంతసేపటి క్రితమే నిన్న కలుసుకొని ఆయన రాష్ట్ర పరిస్థితిని గురించి చర్చించారు.

పోలీస్ వ్యవస్థలో మార్పుల ఆవశ్యకత

శిక్షణ సంస్థల అధిపతుల గోష్టిలో రాష్ట్ర గవర్నర్ సూచన

హైదరాబాద్ ఆగస్టు 5 (పి.టి.ఐ.)

మనదేశంలో పోలీసులపట్ల సద్భావాన్ని కలిగించడానికి ప్రయత్నం చేయాలని రాష్ట్రగవర్నర్ ఎస్. ఓబుల్‌రెడ్డి పోలీస్ శిక్షణ సంస్థల అధిపతుల ఏడవ గోష్ఠిలో ప్రసంగిస్తూ పిలుపు ఇచ్చారు.

ఆనాడు ప్రజలలో విశ్వాసం పెంపొందేలా పోలీసులు ప్రవర్తించాలని వారు కోరారు. చేస్తున్నట్లు, పోలీసులంటే భయం కలిగేలా చేయాలనేది సాధారణ ప్రజల అభిప్రాయమని ఆ ప్రజల అభిప్రాయం మారాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కోరారు.

పోలీసులు సామాజిక దురుసుగా ప్రవర్తించరాదని, పోలీసులు ప్రవర్తనకు సంబంధించి ఎవరూ ముందుకు రాకపోవడంవల్ల పట్టపగలు జరిగిన హత్యలను కూడా నిర్మూలించాలని నేరస్థులను పట్టుకోవడానికి వీలు లేకపోతున్నదని గవర్నర్ అభిప్రాయపడ్డారు.

అన్ని స్థాయిలలోను పోలీస్ సామర్థ్యాన్ని అభివృద్ధి పరచాలని ముఖ్యంగా నేర పరిశోధన స్థాయిలో సామర్థ్యాన్ని పెంపొందించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ కనీస విద్యార్హత మెట్రిక్యులేషన్ కావాలని గవర్నర్ సూచించారు.

పోలీస్ పాలనా వ్యవస్థను మెరుగుపరచడానికి పోలీస్ సిబ్బంది ఉద్యోగ పరిస్థితులను అభివృద్ధి పరచడానికి రాష్ట్ర పోలీస్ కమిషనను ఏర్పాటు చేయడం అవసరమని గవర్నర్ ఓబుల్‌రెడ్డి సూచించారు.

పోలీస్ సేవలలోను కోరుటలోను ఉండవలసిన అన్ని సౌకర్యాలు సాంకేతిక లేవని పోలీస్ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలను సమకూర్చడానికి ప్రభుత్వం తగినంతగా నిధులను సమకూర్చాలని ఆయన అన్నారు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ అవసరమైనమేరకు నిధులను సమకూర్చగలనన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు కేసుల దర్యాప్తును జూనియర్ సబ్ఇన్‌స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్‌కు వదలరాదని సీనియర్ అధికారులు నిర్వహించాలని కూడా శ్రీ ఓబుల్‌రెడ్డి సూచించారు.

పోలీస్ పరిశోధనా అభివృద్ధి బ్యూరో డైరెక్టర్ శ్రీ వేణుగోపాలరావు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది శిక్షణకు నిధుల కొరత సౌకర్యాలకొరత ఉన్నవని ప్రభుత్వము ఈ విషయమై శ్రద్ధ తీసుకోవాలని కోరారు పోలీస్ శిక్షణకై పోలీస్ బడ్జెట్‌లో ప్రస్తుతం 0.7 శాతాన్ని కేటాయిస్తున్నారని దీనిని 1.5 శాతానికి పెంచాలని శ్రీ వేణుగోపాలరావు సూచించారు. తొలుత గవర్నరుకు ఇతర ప్రతినిధులకు పోలీస్ ఇన్స్‌పెక్టర్ జనరల్ కె. రామదంద్రారెడ్డి స్వాగతం చెప్పారు.

పోలీసు ఉద్యోగులకు ఆధునిక పద్ధతులలో శిక్షణ ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వాలు అధిక మొత్తాలను కేటాయించాలని పోలీసు శిక్షణాసంస్థల అధిపతులు కోరారని హైదరాబాదు న్యూస్ సమాచార్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

పోలీసు అధికారులకు మూడు పద్ధతులలో శిక్షణ లోపించిందని, ఈ కొరతను తీర్చడానికి ఆధునిక శిక్షణా పద్ధతులపై సాహిత్యం తయారుచేసి, ప్రాంతీయ భాషలలో తర్జుమాచేసి అధికారులకు అందించాలని ప్రతినిధులు కోరారు.

ఇందు నిమిత్తం ఢిల్లీలోని పోలీసు పరిశోధనా అభివృద్ధి కేంద్రంలో ప్రత్యేక శాఖను నెలకొల్పాలని ప్రతినిధులు సూచించారు.

పోలీసు అధికారులకు శిక్షణ ఇచ్చే

అధ్యాపకులకు ప్రత్యేకంగా శిక్షణ సంస్థలు నెలకొల్పాలని సమావేశంలో వారొకన్న పరిశీలుల సూచించారు.

సామాన్య ప్రజలు ఏ పనిలో కాని సేవలు, కేసులు నమోదు చేసుకోవడానికి కేసు ఏర్పాటుకోసం సుస్థిరంగాను అధికారులు వారికి అదనపు ఫండ్లు వాటిని అటువంటి కానిస్టేబుళ్లకు మాత్రం ప్రత్యేకశిక్షణ ఇవ్వాలని ప్రతినిధులు కోరారు.

16న సూపర్ బజార్ అధికార్ల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 5 యు.ఎన్.ఐ.

రాష్ట్రంలోగల సూపర్‌బజార్ల మేనేజింగ్ డైరెక్టర్లు, అధికారుల సమావేశం ఆగస్టు 16వ తేదీన ముఖ్యమంత్రి ఇక్కడ ప్రారంభిస్తారు.

దినంపయోగాన్ని తగ్గించి రూపొందించడం, యాజమాన్యం కొనుగోలు వెలికి పునరీపవస్థీకరణ పదం సమస్యలతోపాటు సూపర్‌బజార్ల విధానాలకు యాజమాన్య వ్యవహారాలకూ సంబంధించిన కొన్ని అంశాలపై సభలో చర్చలు జరుగుతాయి. బియ్యం, పప్పులు, వంటనూనెలు వంటి కొన్ని అత్యవసర సరకులను ఎల్లకాలమూ నష్టములేని విధంగా అమ్మేవిషయమై ప్రధానంగా చర్చలు జరుగుతాయి.

నగరంలోనేడు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రైల్వే వర్క్స్ సెంట్రల్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవాలు ఖైరతాబాదు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కాన్ఫరెన్సు హాలులో సాయంత్రం 6 గంటలకు జరుగుతాయి.

ఈ సందర్భంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె.యం. రసూలు సత్కారం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. భగవాన్‌దాస్ అదనపు కార్యదర్శి శ్రీ బి.పి.ఆర్. విఠల్ ముఖ్య అతిథులుగా హాజరవుతారు.

* * *

జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి సంఘం వార్షికోత్సవం సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది. దక్షిణ మధ్య రైల్వే ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీరు శ్రీ కె. శ్రీనివాసన్ ప్రసంగిస్తారు. బహుమతి ప్రదానం చేస్తారు.

క్రీడాభూమి

బ్లాక్, జిల్లా స్థాయిలో మహిళలకు ఆటల పోటీల నిర్వహణ

స్పోర్ట్సు కౌన్సిల్ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 5 యు.ఎన్.ఐ.)

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ బ్లాకు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఆటల పోటీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎ.ఎస్.వి. ప్రసాద్ తెలియజేసారు.

యువజనులకు ఆటలలో శిక్షణ ఇవ్వడానికి బ్లాకు, జిల్లా స్థాయిలలో శిబిరాల నిర్వహణకు 8 లక్షల 24 వేలు కేటాయించారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో బహుమతులు గెలుచుకున్న స్కూలు విద్యార్థులు కాలేజి విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయాలని కౌన్సిల్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

కొత్త ఉపాధ్యక్షులుగా అడ్మిరల్ ఆర్.డి. కటారి అండ రామానందరావు కోశాధికారిగా శ్రీ శివకుమార్‌లాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అక్టోబరులో భారత హాకీజట్టు న్యూజిలాండు పర్యటన

పూనా, ఆగస్టు 5 పి.టి.ఐ.)

భారత హాకీజట్టు అక్టోబరు రెండవతేదీ నుండి ఇరవై ఎనిమిదవ తేదీవరకు న్యూజిలాండ్‌లో పర్యటిస్తుందని భారత హాకీ ఫెడరేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ ఎ. దివెడ్ నిన్న ఒక అధికార ప్రకటనలో తెలిపారు.

న్యూజిలాండ్ హాకీ అసోసియేషను నుండి నిన్న ఈ విషయం గురించి అంగీకారం వచ్చిందని ఆయన అన్నారు.

న్యూజిలాండ్ పర్యటనకాలంలో భారత జట్టు ఇరవై నాలుగు మంది సభ్యులకు అయ్యే ఖర్చులు న్యూజిలాండ్‌వారే భరిస్తారని, న్యూజిలాండ్ నుండు తిరిగి వచ్చేందుకు అయ్యేఖర్చులు మాత్రం భారత హాకీ ఫెడరేషన్‌వారు భరిస్తారని శ్రీ దేవెడ్ చెప్పారు.

ఈ జట్టులో పదునెనిమిది మంది క్రీడాకారులు ఇద్దరు అధికారులు ఉన్నారు.

ఈ పర్యటన సందర్భంలోనే మరో రెండుదేశాలలోకూడా ఆటలుఆడే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇండియా సహాయంతో ఢాకాలో నిర్మించే అణు రియాక్టర్ మూడేళ్ళలో సిద్ధం

లక్నో, ఆగస్టు 5 (పి.టి.ఐ.)

భారతదేశం సహాయంతో బంగ్లాదేశ్‌లో నిర్మించే తొలి అణురియాక్టర్ సుమారు మూడేళ్ళలో సిద్ధమౌతుందని బంగ్లాదేశ్ అణుశక్తి కమిషన్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ వర్రుద్దీన్ చెప్పారు.

ఒకటి మెగావాట్ శక్తిగల ఈ అణురియాక్టర్‌కు యురేనియమ్ ఇంధనంమినహా ఇంచుమించు మిగిలిన అణు సామగ్రిని, విడిభాగాలను భారతదేశం సరఫరాచేస్తుంది.

ప్రెస్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఇక్కడ జరుగుతున్న ఒక చర్చాగోష్ఠిలో పాల్గొనడానికై డాక్టర్ వర్రుద్దీన్ ఇక్కడకు వచ్చారు శ్రీలంక నేపాల్ బంగ్లాదేశ్‌లకు చెందిన విజ్ఞాన శాస్త్రవేత్తలు వైజ్ఞానిక రచయితలు ఈ చర్చాగోష్ఠిలో పాల్గొంటున్నారు.

సెప్టెంబర్ నెలలో బంగ్లాదేశ్ నుండి ఒక ప్రతినిధివర్గం భారతదేశం వచ్చి ఈ రియాక్టర్ నమూనాను గూర్చి చర్చలు జరుపుతుందని ఆ తరువాత నమూనా విషయంలో నిర్ణయం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఢాకాకు 20 కిలో మీటర్ల దూరంలో ఈ రియాక్టరును నిర్మిస్తారని, బంగ్లాదేశ్ శాస్త్రవేత్తలే నమూనా రచన చేస్తారని ఆయన చెప్పారు.

బ్యాంకు కృషివల్ల హరిజనులకు రుణ విమోచనం

హైదరాబాద్, ఆగస్టు 5 (పిటిఐ)

చిత్తూరు జిల్లాలోని గంగిరెడ్డిపల్లి అభివృద్ధి సాధించడానికి సేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంపిక చేసుకున్న తర్వాత ఆ గ్రామంలోని హరిజనులు వడ్డీ వ్యాపారుల దురాగ్రహాల పీడననుండి పూర్తిగా విముక్తమైనారు. బ్యాంకు సహాయంతో హరిజన కుటుంబాలు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడమే కాక తోళ్ళ పరిశ్రమ, మేకల పెంపకం వంటి అనుబంధ వృత్తులను చేపటారు వారు తమ పూర్వపు రుణాలనుండి విముక్తి పొందటమేకాక కొంతగా భూములను కొనగలిగే స్థితి వచ్చారు. ఆ గ్రామంలోని ఇతరుల ఆర్థికపరిస్థితి కూడా మెరుగయింది గ్రామంలో వివిధ వృత్తుల వారికి రిణాలకు దుకాణదారులకు కూడా బ్యాంకురుణాలు ఇచ్చి తోడ్పడుతున్నది.

ప్రొద్దుటూరులో మహిళా కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, ఆగస్టు 5

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు మొన్న ప్రొద్దుటూరులో ప్రసంగిస్తూ ప్రొద్దుటూరులో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ కాలేజీ కళాశాలలను వెంటనే జూనియర్ కళాశాలగా మార్చి ఆతర్వాత మహిళా డిగ్రీ కళాశాలగా చేస్తారని అన్నారు. జూనియర్ కళాశాల ఏర్పాటుకు తగిన స్థలం ఎంపిక చేయమని ఉన్నత పాఠశాల నిర్వహణ సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.

ఉన్నత పాఠశాల ఉత్సవాలలో పాలుపంచుకొని ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. దేవర శెట్టి చెంచమ్మ అనే స్థానిక ప్రముఖులు వారు తెలిపిన విరాళాలతో ఈ హాలు నిర్మిస్తున్నారు.

7న జాంబాగ్ పండ్ల వర్తకులకు రుణాల పంపిణీ

హైదరాబాదు ఆగస్టు 5

జాంబాగ్ ప్రాంతంలో తొలగించిన పండ్ల వ్యాపారులకు 7వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుత్లీబౌలి మునిసిపల్ మార్కెట్ సంతలో మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు రుణాలు పంచి పెడతారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప. ఎన్. వెద్య ప్రధాన అతిథిగా పాల్గొంటారు శాసన సభ్యులు ఎన్ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహిస్తారు.

ఈ పండ్ల వర్తకులకు రెండు వేల రూపాయల రుణాన్ని హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఇస్తున్నది దీనిని వారు 20 వాయిదాలలో తిర్చాల్సి ఉంటుంది.

డివిజనల్ అటవి శాఖాధికారి కార్యాలయము మహబూబ్ నగర్

వేలము ప్రకటన

మహబూబ్ నగర్ డివిజనుకు చెందినటువంటి సీతాఫలము, రొసపుప్పము (రొసగడ్డి) యూనిట్లు 1975-76 సంవత్సరముకు గాను తేది 11-8-1975 ఉదయము 11-00 గంటలనుండి అటవి శాఖాధికారి కార్యాలయము మహబూబ్ నగరనందు వేలము వేయబడును. వేలము చేయబడు యూనిట్ల పూర్తి వివరములు మరియు వేలపు నిబంధనములు అటవిశాఖాధికారి మహబూబ్ నగర్ కార్యాలయమునుండి పొందవచ్చును

(సం) ఎన్. సుబ్బారావు
డివిజనల్ అటవి శాఖాధికారి
మహబూబ్ నగర్

(DIPR-929/CL)

స్పెషల్ ఆఫీసర్ ఎం సి హెచ్ వారి ఉత్తర్వు ప్రకారం
25-8-75 తేదీ సోమవారం
ఉదయం 11 గంటలకు
హైల్ గారెన్ ట్రక్ టెర్మినల్, మలక్ పేటవద్ద

వేలం

రద్దుచేయబడిన 2 డాడ్జి లారీలు మరియు 20 టెంపోలు పైస్థలంలో వేలం వేయబడును.
వివరములతో విడిగాకరపత్రాలు ప్రచురింపబడినవి

ఎస్టేట్ (సేల్స్) కార్పొరేషన్,
రిజిష్టర్డు న్యూపారడైజ్ ల్యాన్డులోపల, మొజంజాహిమార్కెట్, ఫోను: 51891.

(Khan & Sons)

మిలిటరీ ఇంజనీరు సర్వీసులు

సికిందరాబాదులో జిఎన్ ఎన్ డివిజన్లో 84 యూనిట్లకు నూతన యూన్సిరీలు, ప్రత్యేకంగల స్నానశాలలు, వాటర్ క్లోజెట్లు, యూరినల్సు, డ్రైనేజీలు, సాకేజి పిట్లు మెరుగుపరచుటకు టెండరు ఫారాలు గారిసన్ ఇంజనీరు, మదిహోరు సికిందరాబాదు-9 వారు అర్హులైన కంట్రాక్టర్లనుండి 18.8.75 తేది వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అంచనా ఖరీదు. రు. 1.47 లక్షలు ధరావతు పైకం రు. 7,350/- ఎం ఇ ఎస్ జాబితాలో లేని కంట్రాక్టర్లు దరఖాస్తులతో బాటుగా ఇతర శాఖలలో ఎన్లిస్టు అయినట్లుగా ఉత్తర్వుల కాపీలు, బిఐసిపి అర్హత స్తోమత మరియు గత 2 సంవత్సరాలలో నిర్వహించిన పనుల వివరాలను తెలియజేయాలి

(DAVP-683 (428)/75)

శ్రీ పురుషులకు శుభసూచన పెండ్లి కన్నముందు లేక పెండ్లితర్వాత మీకు సంభవించిన నరముల బలహీనత లేక అంటువ్యాధులు గమనించి



శ్రీడా॥ దేశ్ ముఖ్

